జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 205 | SANDESHAM TIMES | ఆదివారం 21 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.



## చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృద్ధికి బాటలు వేస్తాయి

### అనకాపల్లిలో 'ముస్తాబు' కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు

- రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అమలుకు నిర్ణయం.....
- వ్యక్తిగత శుభ్రత, ఆత్మవిశ్వాసం పెంచడమే కార్యక్రమ లక్ష్యం
- పార్వతీపురం మన్యం కలెక్టర్ ఆలోచనను ప్రశంసించిన ముఖ్యమంత్రి......
- త్వరలో 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటన

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
చిన్న చిన్న ఆలోచనలు ఒక్కోసారి అభివృద్ధికి, గొప్ప మార్పులకు బాటలు వేస్తాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కొన్ని ఆలోచనలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయని, 'ముస్తాబు' అలాంటి కార్యక్రమమేనని తెలిపారు. విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రత, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని ఆయన శనివారం లాంఛనంగా ప్రారంభించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలం తాళ్లపాలెంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ముస్తాబు కార్నర్'ను సీఎం పరిశీలించి, విద్యార్థినులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమం నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అమలు కానుందని చంద్రబాబు ప్రకటించారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక అధికారి చొరవతో మొదలైన మంచి

మిగతాది 2 లో...



## ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు

### ఆ చట్టం తీసుకువస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

- ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రేవంత్ రెడ్డి
- డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి ఎంతో కీలకమన్న ముఖ్యమంత్రి....
- వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం తీసుకు-వస్తామని వెల్లడి

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
ఇతర మతాలను ఎవరైనా కించపరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో హేట్ రేట్ చట్టం ప్రవేశపెడతామని వెల్లడించారు. ఎవరి మతాన్ని వారు ఆచరించే స్వేచ్ఛను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఇటీవల కర్ణాటక ప్రభుత్వం ఇతర మతాలను కించపరచకుండా చట్టాన్ని సవరించిందని గుర్తు చేశారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నామంటే సోనియా గాంధీ పాత్ర, త్యాగం ఉందని అన్నారు. డిసెంబర్ నెల కాంగ్రెస్ పార్టీకి చాలా కీలకమైనదని ఆయన

మిగతాది 2 లో...

## మీ చాప్టర్ క్లోజ్...

### జగన్ రెడ్డి ఇంకా భ్రమలోనే బతుకుతున్నారు: మంత్రి సవిత

పీపీపీపై జగన్‌ది ద్వంద్వ వైఖరని మంత్రి సవిత విమర్శ

ఢిల్లీలో ఎంపీల మద్దతు, ఇక్కడ గల్లీ రాజకీయాలని ఎద్దేవా

కోడి కత్తి, గులకరాయి డ్రామాల్లాగే సంతకాల డ్రామా అని ఫైర్

మెడికల్ కాలేజీలను పీపీపీలోనే పూర్తి చేస్తామని స్పష్టీకరణ

అభివృద్ధికి అడ్డుపడితే రాష్ట్ర ద్రోహిగా మిగిలిపోతారని హెచ్చరిక

2

## ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్

- గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్నారన్న సోనియా
- మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆరోపణ
- ఈ నల్ల చట్టంపై పోరాటానికి సిద్ధమన్న సోనియా

**జాతీయం, సందేశం టైమ్స్ :**
కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ (సీపీపీ) చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (వీ+బీ=జు+గూ)పై కేంద్ర ప్రభుత్వం పద్ధతి ప్రకారం బుల్డోజర్ నడుపుతోందని ఆమె శనివారం ఆరోపించారు. ఇది గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీల హక్కులను కాలరాయడమేనని, వారి జీవనోపాధిపై జరుగుతున్న దాడి అని అభివర్ణించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో ఒక వీడియో సందేశాన్ని పంచుకున్నారు. రెండు రోజుల క్రితం పార్లమెంటులో వీబీ-జీ రామ్ జీ బిల్లు 2025ను ఆమోదించిన నేపథ్యంలో

2



## కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు..

### రేవంత్ రెడ్డి హనీమూన్ ముగిసింది: కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్య

కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపు నిర్ణయిస్తామని వెల్లడి

రేవంత్ రెడ్డిని మాత్రం తాను ఫుట్‌బాల్ ఆడుకుంటానని వ్యాఖ్య

తాను ఫెయిల్యూర్ లీడర్‌ను కాదన్న కేటీఆర్

రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో 7 ఉప ఎన్నికల్లో ఓడిపోయారని వ్యాఖ్య

2



**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి హనీమూన్ ముగిసిందని ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ రేపు అన్ని విషయాలపై

## పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం

### 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేసిన పవన్ కల్యాణ్

ఉభయ గోదావరి జిల్లాలకు సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

పవన్ కల్యాణ్‌కు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక అభినందనలు

లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరో కీలక హామీని నెరవేర్చే దిశగా ముందడుగు వేసింది. ఉభయ గోదావరి జిల్లాల్లోని ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించే లక్ష్యంతో ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి

మిగతాది 2 లో...



## బడ్జెట్.. ప్రతిపాదనలు పంపించాలని కోరిన తెలంగాణ ఆర్థిక శాఖ

### 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ రూపకల్పనకు శ్రీకారం

అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను కోరిన ఆర్థిక శాఖ

ఫిబ్రవరి లేదా మార్చి నెలలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
రాష్ట్రంలో బడ్జెట్ కసరత్తు ప్రారంభమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ రూపకల్పనకు తెలంగాణ ఆర్థిక శాఖ శ్రీకారం చుట్టింది. ఈ మేరకు అన్ని శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను కోరింది. జనవరి 3వ

మిగతాది 2 లో...



## ఇతర మతాలను కించపరిస్తే కఠిన చర్యలు




అన్నారు. డిసెంబరు నెలలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని, సోనియా గాంధీ ఇదే నెలలో జన్మించారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఏసు ప్రభువు బోధనల స్ఫూర్తితోనే తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. శాంతిని కాపాడుతూనే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని, ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో వ్యవసాయంపై రూ.1.04 లక్షల కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. ద్వేషించే వారిని కూడా ప్రేమించేలా జీసస్ చేశారని, ప్రపంచానికి ఆయన శాంతి సందేశం అందించారని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనిషి సగటు జీవన ప్రమాణం 32 ఏళ్లు అయితే ప్రస్తుతం 72గా ఉందని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత చేశాయో క్రైస్తవ మిషనరీలు కూడా అంతేచేశాయని ప్రశంసించారు.

## చిన్న ఆలోచనలే ఒక్కోసారి గొప్ప అభివృదికి బాటలు వేస్తాయి



పనిని రాష్ట్రమంతటా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "విద్యార్థుల్లో వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. పాఠశాలకు చక్కటి యూనిఫాంతో, పరిశుభ్రంగా రావాలి. చక్కగా తల దువ్వుకోవడం, భోజనానికి ముందు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి మంచి అలవాట్ల వల్ల ఆరోగ్యంగా ఉంటారు. ఈ ముస్తాబు కార్యక్రమానికి అదనంగా డబ్బులు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. దీనివల్ల విద్యార్థుల్లో చదువుపై శ్రద్ధ పెరగడమే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా అలవడతాయి" అని వివరించారు. రాష్ట్రంలోని 75 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. "మీరంతా రాష్ట్రానికి గొప్ప ఆస్తి. అందుకే అమ్మకు వందనం ద్వారా ఆర్థిక సాయం, నాణ్యమైన పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, పౌష్టికాహారంతో కూడిన భోజనం అందిస్తున్నాం. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరాలంటే చిన్నతనం నుంచే కృషి చేయాలి. విద్యార్థులంతా నాలెడ్జ్ ఎకానమీలో భాగం కావాలి" అని ఆకాంక్షించారు. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని సీఎం ప్రకటించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యారంగంలో వినూత్న సంస్కరణలు తీసుకొస్తున్నారని, విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మంత్రులందరూ కృషి చేస్తున్నారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు

## బడ్జెట్.. ప్రతిపాదనలు పంపించాలని కోరిన తెలంగాణ ఆర్థిక శాఖ

తేదీలోపు ప్రతిపాదనలు పంపించాలని ఆర్థిక శాఖ అన్ని శాఖలకు సూచించింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సవరించిన ప్రతిపాదనలు కూడా పంపాలని కోరింది. అన్ని శాఖల నుంచి ప్రతిపాదనలు అందిన తర్వాత, శాఖల వారీగా మంత్రులు, కార్యదర్శులతో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమీక్షలు జరిపి బడ్జెట్ కేటాయింపుల అంచనాలపై చర్చిస్తారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ప్రస్తుత ఏడాది పన్నుల ద్వారా రూ.1.75 లక్షల కోట్లకు పైగా ఆదాయం వస్తుందని ఈ ఏడాది బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది. ఇప్పటివరకు లక్ష కోట్ల రూపాయలు వచ్చినట్లు అంచనాలు ఉన్నాయి. మార్చి నాటికి పన్నుల వసూళ్లు బాగా పుంజుకుంటాయని భావిస్తున్నారు.

## పోలియో నుండి రక్షిద్దాం- ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం



**పులివెందుల డిసెంబర్ 20 (సందేశం టైమ్స్):** పల్స్ పోలియో అనేది భారతదేశంలో పోలియోమైలిటి %ష%స్ను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం స్థాపించిన ఒక రోగనిరోధక ప్రచారం. 1988లో ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ తీర్మానం తర్వాత 1988లో పోలియో నిర్మూలనకు ప్రపంచ చొరవతో పల్స్ పోలియో ప్రారంభించబడింది, 1995లో భారతదేశంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం ప్రారంభించబడింది. అందువల్ల పోలియోతో పోరాడటానికి ప్రతి సంవత్సరం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ టీకాలు వేయడం జరుగుతుంది. బాల్య టీకాలు ఆధునిక వైద్యశాస్త్రం సాధించిన గొప్ప విజయాలలో ఒకటి. నిజానికి, టీకాలు వేసిన పిల్లలకు తల్లిదండ్రులు ఇకపై తమ బిడ్డ మరణం లేదా కోరింత దగ్గు, పోలియో, డిఫ్తీరియా, హెపటైటిస్ లేదా ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల వైకల్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం పోలియో కార్యక్రమం జరగనుంది.జరుగుతోంది. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయనున్నారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో అర్హులైన చిన్నారులను గుర్తించి ఏర్పాట్లు పూర్తి చేశాయి. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఒక్కసారి వచ్చిన పోలియో వ్యాధి జీవితాంతం వికలాంగతకు దారితీసే ప్రమాదం ఉండటంతో, పోలియో చుక్కలు చిన్నారులకు రక్షణ కవచంలా పనిచేస్తాయి. పోలియో వైరస్ నుంచి చిన్నారులకు సంపూర్ణ రక్షణ శాశ్వత వికలాంగతను నివారించే అవకాశం శరీర రోగనిరోధక శక్తి పెరుగుదల భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదిస్తుంది. జలుబు, జ్వరం ఉన్నా కూడా పోలియో చుక్కలు వేయించవచ్చు ఇప్పటికే చుక్కలు వేసినా మళ్లీ వేయించాల్సిందే సమీపంలోని పోలియో కేంద్రానికి తప్పకుండా తీసుకువెళ్లాలి. కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రుడు బాధ్యతగా పాల్గొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా రాష్ట్రాన్ని పోలియో రహితంగా నిలబెట్టేందుకు సహకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు.

# మీ చాప్టర్ క్లోజ్...

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇంకా పాత భ్రమల్లోనే బతుకుతున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు 'డైవర్షన్' రాజకీయాలకు తెరలేపుతున్నారని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మెడికల్ కాలేజీల విషయంలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానంపై వైసీపీది ద్వంద్వ వైఖరని, వారి ఎంపీలు ఢిల్లీలో మద్దతుగా సంతకాలు పెట్టి, ఇక్కడ గల్లీలో జగన్ డ్రామాలు ఆడుతున్నారని ఆమె ఆరోపించారు. శనివారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. గతంలో కోడికత్తి, గులకరాయి డ్రామాలతో ప్రజలను మోసం చేసిన జగన్, ఇప్పుడు 'కోటి సంతకాలు' అంటూ కొత్త నాటకం మొదలుపెట్టారని సవిత ఎద్దేవా చేశారు. "ప్రజలు మీ నాటకాలను గ్రహించి, మిమ్మల్ని రాజకీయాల నుంచి డైవర్షన్ చేసి ఇంటికి పంపారు. చంద్రబాబు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అధికారం ఇచ్చారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మేం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం" అని ఆమె



అన్నారు. 17 మెడికల్ కాలేజీలు తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్న జగన్, వాటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఖర్చు చేసింది సున్నా అని విమర్శించారు. కేంద్రం ఇచ్చిన రూ.1,550 కోట్ల నిధులతోనే పనులు మొదలుపెట్టి మధ్యలో వదిలేశారని, దీనిపై త్వరలోనే ఆరోగ్య శాఖ మంత్రి పూర్తి లెక్కలతో వాస్తవాలు బయటపెడతారని తెలిపారు. పేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న లక్ష్యంతోనే పీపీపీ మోడల్‌లో మెడికల్ కాలేజీలను పూర్తి చేయాలని ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని సవిత స్పష్టం చేశారు. "ప్రజలకు మంచి జరుగుతుంటే దానిపై కూడా విషం చిమ్మడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. పీపీపీ విధానం ఇతర రాష్ట్రాల్లో ఎలా విజయవంతమైందో మీకు తెలిసినా, కేవలం రాజకీయ లబ్ధి కోసమే విమర్శలు చేస్తున్నారు" అని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడం, ప్రపంచ బ్యాంకుకు లేఖలు రాసి అప్పులు పుట్టకుండా చేయడం వంటి చర్యలతో జగన్ 'ఆంధ్రప్రదేశ్ ద్రోహి'గా మారుతున్నారని ఆమె హెచ్చరించారు. "మీ సొంత తల్లి, చెల్లి కూడా మిమ్మల్ని నమ్మని పరిస్థితి ఉందంటే మీ వ్యక్తిత్వం ఏంటో ప్రజలు అర్థం చేసుకున్నారు" అని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి సవిత వివరించారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు, మంత్రి లోకేశ్ విదేశీ పర్యటనలతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు తీసుకొస్తున్నారని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. "మీరు ప్రజావేదికను కూల్చి, పోలవరాన్ని పాడుబెట్టి, టిడ్కో ఇళ్లను గాలికి వదిలేశారు. కానీ మేము వాటిని పూర్తి చేసి ప్రజలకు అందిస్తున్నాం. ప్రజల సొమ్ముతో మొదలుపెట్టిన ఏ ప్రాజెక్టునైనా పూర్తి చేయాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం" అని అన్నారు. "ముప్పై ఏళ్లు నేనే సీఎం అని విర్రవీగిన మీకు, ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదంటే మీ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోండి. మీ చాప్టర్ క్లోజ్ అయిపోయింది. ఇప్పటికైనా భ్రమల నుంచి బయటకు వచ్చి, అభివృద్ధికి సలహాలు ఇవ్వండి. మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో పూర్తి చేసి తీరుతాం. పేదలకు నాణ్యమైన వైద్యం, విద్య అందించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడమే మా లక్ష్యం" అని మంత్రి సవిత స్పష్టం చేశారు.

# కేసీఆర్ ప్రజల్లోకి వస్తున్నారు..



పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. కేసీఆర్ బహిరంగ సమావేశాలపై రేపటి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటారో తనకు తెలియదని, కానీ తాను మాత్రం ఆయనతో ఫుట్‌బాల్ ఆడుకుంటానని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తనను ఫెయిల్యూర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడంపై కూడా కేటీఆర్ స్పందించారు. తాను ఫెయిల్యూర్ నాయకుడిని కాదని ఆయన అన్నారు. తాను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక 32 జిల్లా పరిషత్‌లు, 136 మున్సిపాలిటీలను గెలిచామని గుర్తు చేశారు. అయితే రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 7 ఉప ఎన్నికలు నిర్వహిస్తే అన్ని స్థానాల్లో ఓడిపోయారని కేటీఆర్ గుర్తు చేశారు. ఆయన ముఖ్యమంత్రి అయ్యాక సొంత పార్లమెంటు స్థానాన్ని కూడా గెలిపించలేకపోయారని విమర్శించారు. తాను ఐరన్ లెగ్ కాదని, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు అని ఆయన అన్నారు. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్లల్లో జరుగుతున్నాయో అందరికీ తెలుసని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఢిల్లీలోని తుగ్లక్ రోడ్డులో రేవంత్ రెడ్డి ఇల్లును రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీ అని ఆయన ఆరోపించారు. సీఎం రమేశ్‌కు కాంట్రాక్టులు ఇస్తుంది రేవంత్ రెడ్డేనని అన్నారు. తాను ముఖ్యమంత్రి ఇంట్లోని మహిళలు, పిల్లలు, మనవడి గురించి మాట్లాడనని కేటీఆర్ స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వలె తాను కుటుంబ సభ్యుల గురించి మాట్లాడి చిల్లర రాజకీయాలు చేయదలుచుకోలేదని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

# పవనన్న చేసిన భగీరథ ప్రయత్నం

పవన్ కల్యాణ్ 'అమరజీవి జలధార' పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా ప్రజల దాహార్తి తీర్చడానికి కృషి చేయనున్నారు. ఈ కార్యక్రమంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు స్వచ్ఛమైన జలాలు అందించేందుకు పవన్ చేసిన భగీరథ ప్రయత్నం ఫలించిందని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మరో హామీని నెరవేరుస్తున్న పవన్ కల్యాణ్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మంత్రి లోకేశ్ శు భాకాంక్షలపై పవన్ కల్యాణ్ స్పందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'జల్ జీవన్ మిషన్' పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పారు. "ప్రజలందరికీ రోజుకు కనీసం 55 లీటర్ల సురక్షిత త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం ద్వారా, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రిగా ఈ అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల దాహార్తి తీర్చే ఈ 'అమరజీవి జలధార ప్రాజెక్ట్' పట్ల అభినందనలు తెలియజేసినందుకు



మిత్రుడు, సహచర మంత్రివర్యుడు నారా లోకేశ్ కు హృదయపూర్వక ధన్యవాదాలు. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారిని నిరంతరం స్మరించుకునేలా మధ్యాహ్న భోజన పథకానికి నామకరణం చేసినందుకు, ఆవిడ జన్మించిన గోదావరి నేల నుంచి మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఎక్స్ లో స్పందించారు.

# ఉపాధి హామీ పథకంపై కేంద్రం బుల్డోజర్



సోనియా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దాదాపు రెండు దశాబ్దాల క్రితం మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలో ఈ చట్టాన్ని తీసుకొచ్చిన విషయాన్ని సోనియా గుర్తుచేశారు. ఇది కోట్లాది గ్రామీణ కుటుంబాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు జీవనోపాధి భద్రత కల్పించిన ఒక విప్లవాత్మక అడుగు అని ఆమె పేర్కొన్నారు. కరోనా మహమ్మారి సమయంలో ఈ పథకం పేదలకు జీవనాధారంగా నిలిచిందని తెలిపారు. అయితే, గత 11 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చేందుకు అనేక ప్రయత్నాలు చేసిందని సోనియా ఆరోపించారు. ప్రతిపక్షాలతో సంప్రదింపులు జరపకుండా, ఏకపక్షంగా ఉపాధి హామీ పథకం స్వరూపాన్నే మార్చేశారని, చివరకు మహాత్మా గాంధీ పేరును కూడా తొలగించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరికి, ఎక్కడ, ఎంత పని ఇవ్వాలనే నిర్ణయాలను క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఢిల్లీ నుంచి తీసుకుంటున్నారని విమర్శించారు. "20 ఏళ్ల క్రితం ఈ చట్టం కోసం నేను పోరాడాను. ఇప్పుడు ఈ నల్ల చట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కూడా నేను కట్టుబడి ఉన్నాను" అని సోనియా ఉద్ఘాటించారు. ఈ పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

## గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటా

### కొడేకల్ నూతన సర్పంచ్ కలాలి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్



**సందేశం టైమ్స్:సంగారెడ్డి ప్రతినిధి 20డిసెంబర్** ఇటీవల మూడు విడతలుగా ఉత్కంఠభరితంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆందోల్ మండలం కొడేకల్ గ్రామ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కలాలి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ ఘన విజయం సాధించారు. నామినేషన్ దాఖలు చేసిన నాటి నుంచి కౌంటింగ్ వరకు ప్రచారం ప్రశాంతంగా, హోరాహోరగా కొనసాగింది. కౌంటింగ్ ఫలితాల్లో ప్రత్యర్థి అభ్యర్థులపై స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందిన కలాలి లక్ష్మి రాజేశ్వర్ గౌడ్ కొడేకల్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ప్రేమతో నన్ను ఆదరించి, మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి, ఓటు వేసి గెలిపించిన కొడేకల్ గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. నా గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన గ్రామ పెద్దలకు, యువజన నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు," అని అన్నారు. అలాగే కొడేకల్ గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, గ్రామ ప్రజల కష్టసుఖాల్లో ఎల్లవేళలా అండగా ఉంటానని ఆమె భరోసా ఇచ్చారు.

## హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం

### ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం

**భక్తి మార్గంతో మనసు ప్రశాంతత**

**భగవత్ కార్యాం లో భాగస్వాములు కావాలి**

**దేశాయిపేట మెట్టు రాములుశర్మ**





**సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 20** కొడిపల్లి మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి , మాధవి, పట్లోరి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ మాజీ ఉప సర్పంచ్ .మాధవ రావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు



## గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

**సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 20** నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థి కుమ్మరి శివలీల సతీష్ కుమార్లు గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. కొడిపల్లి మండలం గ్రామానికి చెందిన సర్పంచ్ కుమ్మరి శివలీల గ్రామ అభివృద్ధితోపాటు ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో సర్పంచిగా పోటీచేసి గెలుపొందనని తెలిపారు. గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో ఓరాహెూరీగా తల పడినప్పటికీ ప్రజలు న్యాయబద్ధంగా ఓటు వేసి గెలిపించినం

## మహిళల, బాలికల రక్షణలో భరోసా



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 20డిసెంబర్ సంగారెడ్డి** జిల్లాలో మహిళలు, బాలికల భద్రతకు పోలీసు శాఖ పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ తెలిపారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, ఈవ్%-%టీసింగ్ వంటి సమస్యల నుంచి విముక్తి కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా షీ%-%టీమ్స్, భరోసా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎస్పీ ఆదేశాల మేరకు షీ%-%టీమ్స్ మొర్గి మాడల్ స్కూల్‌లో, భరోసా టీం శివంపేట పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు మహిళా భద్రత, ఈవ్%-%టీసింగ్, పోక్సో చట్టం, అత్యాచార కేసులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

**ఎస్పీ కోటేషన్** "మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులు, ఈవ్%-%టీసింగ్ వంటి సమస్యలను నిర్మూలించడమే లక్ష్యంగా జిల్లాలో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం. షీ%-%టీమ్స్ స్కూల్స్, కాలేజీలు, బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాలను హాట్‌స్పాట్లుగా గుర్తించి నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయి" అని ఎస్పీ తెలిపారు. భరోసా సిబ్బంది ద్వారా విద్యార్థులకు గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్, యుక్త వయసులో చేసే పొరపాట్లు, వాటి వల్ల కలిగే అనర్థాలు, పోక్సో, అత్యాచార కేసుల్లో బాధితులు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.

**ఫిర్యాదులకు గోప్యత** మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా మౌనాన్ని వీడి నిర్భయంగా ఫిర్యాదు చేసినప్పుడే సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఎస్పీ సూచించారు. బాధితులు జిల్లా షీ%-%టీం నెంబర్ 87126 56772 కు కాల్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని, ఫిర్యాదిదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.




# బిఆర్ఎస్ సర్పంచులు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 20డిసెంబర్** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున గెలుపొందిన సర్పంచులకు శనివారం ఆందోల్ నియోజకవర్గ కేంద్రం జోగుపేట పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో అభినందన సభ నిర్వహించారు. ఆందోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నుంచి గెలిచిన సర్పంచులను హరీష్ రావు శాలువాలతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఏడాదిన్నర కాలంగా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కోఆపరేటివ్ ఎన్నికలు నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకంజ వేస్తోందని, ఎన్నికలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి భయం పట్టుకుందా అంటూ ఘాటు విమర్శలు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకో రెండేళ్లు మాత్రమే కొనసాగుతుందని, ఆ తర్వాత మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 85 శాతం ఢిల్లీ నుంచి నేరుగా గ్రామ సర్పంచ్ ఖాతాలో జమ అవుతాయని, దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, ప్రధానమంత్రి గానీ ఆపలేరని పేర్కొన్నారు. దేశంలో ఎమ్మెల్యేలకు, ముఖ్యమంత్రులకు కూడా లేని చెక్ పవర్ గ్రామ సర్పంచ్‌కు మాత్రమే ఉంటుందని తెలిపారు. బిఆర్ఎస్ నుంచి గెలిచిన సర్పంచులు ధైర్యంగా పనిచేసి గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అభినందన సభలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో అవసరమైన సేవలపై మాక్ ఎక్సర్‌సైజ్




**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 20డిసెంబర్** ప్రకృతి విపత్తులు, పారిశ్రామిక ప్రమాదాలు, వరదలు వంటి అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ నెల 22వ తేదీన జిల్లాలో ప్రయోగాత్మకంగా టేబుల్‌టాప్ (మాక్) ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించాలని ఆదేశించిన నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా తక్షణ సహాయక చర్యలపై అధికారుల్లో సన్నద్ధత పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు.

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష** ఈ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని టీజీఐసీసీసీ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్‌డీఎంఏ మేజర్ సుధీర్, ఫైర్ సర్వీసెస్ డీజీ హసనైన్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ తదితర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మాక్ ఎక్సర్‌సైజ్ అవసరం, చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

**కలెక్టర్ కోటేషన్** "జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే సహాయక చర్యలు చేపట్టేందుకు పరిశ్రమల, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య, రెవెన్యూ, పోలీస్ శాఖలతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాం. భారీ, మధ్యతరహా, సూక్ష్మ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేస్తున్నాం" అని కలెక్టర్ తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు, అంబులెన్సులు, రెస్క్యూ, మెడికల్ టీంలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సన్నద్ధంగా ఉందన్నారు.

**లోటుపాట్లను గుర్తించేందుకే మాక్ డ్రిల్** మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా విపత్తుల సమయంలో జిల్లా యంత్రాంగం ఎంత మేరకు సిద్ధంగా ఉందో తెలుస్తుందని, లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల సంబంధిత శాఖల అధికారులు పూర్తి బాధ్యతతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. విపత్తుల సమయంలో నీటిపారుదల, అగ్నిమాపక, విద్యుత్, రహదారులు, పోలీస్, రెవెన్యూ, వైద్య, పౌరసరఫరాల శాఖలు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**పాల్గొన్న అధికారులు** ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్, ఎస్పీ రఘునందన్‌రావు, జీఎం డీఐసీ తుల్జా నాయక్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు, డీటీఓ అరుణ, విపత్తుల నిర్వహణ విభాగం పర్యవేక్షకుడు లింగశేఖర్, అలాగే ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య, పోలీస్, మున్సిపల్ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పోలియో నుండి రక్షిద్దాం- ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం




**పులివెందుల డిసెంబర్ 20 (సందేశం టైమ్స్):** పల్స్ పోలియో అనేది భారతదేశంలో పోలియోమైలిటి %షి%స్ను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం స్థాపించిన ఒక రోగనిరోధక ప్రచారం. 1988లో ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ తీర్మానం తర్వాత 1988లో పోలియో నిర్మూలనకు ప్రపంచ చొరవతో పల్స్ పోలియో ప్రారంభించబడింది, 1995లో భారతదేశంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం ప్రారంభించబడింది. అందువల్ల పోలియోతో పోరాడటానికి ప్రతి సంవత్సరం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ టీకాలు వేయడం జరుగుతుంది. బాల్య టీకాలు ఆధునిక వైద్యశాస్త్రం సాధించిన గొప్ప విజయాలలో ఒకటి. నిజానికి, టీకాలు వేసిన పిల్లలకు తల్లిదండ్రులు ఇకపై తమ బిడ్డ మరణం లేదా కోరింత దగ్గు, పోలియో, డిప్తీరియా, హెపటైటిస్ లేదా ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల వైకల్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం పోలియో కార్యక్రమం జరుగనుంది.జరుగుతోంది. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయనున్నారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో అర్హులైన చిన్నారులను గుర్తించి ఏర్పాట్లు పూర్తి చేశాయి. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఒక్కసారి వచ్చిన పోలియో వ్యాధి జీవితాంతం వికలాంగతకు దారితీసే ప్రమాదం ఉండటంతో, పోలియో చుక్కలు చిన్నారులకు రక్షణ కవచంలా పనిచేస్తాయి. పోలియో వైరస్ నుంచి చిన్నారులకు సంపూర్ణ రక్షణ శాశ్వత వికలాంగతను నివారించే అవకాశం శరీర రోగనిరోధక శక్తి పెరుగుదల భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదిస్తుంది. జలుబు, జ్వరం ఉన్నా కూడా పోలియో చుక్కలు వేయించవచ్చు ఇప్పటికే చుక్కలు వేసినా మళ్లీ వేయించాల్సిందే సమీపంలోని పోలియో కేంద్రానికి తప్పకుండా తీసుకువెళ్లాలి. కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రుడు బాధ్యతగా పాల్గొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా రాష్ట్రాన్ని పోలియో రహితంగా నిలబెట్టేందుకు సహకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు.

# పేదల దైవం వైయస్ జగన్

- చరిత్రలో నిలిచిపోయే సంక్షేమపథకాలు.. విప్లవాత్మక సంస్కరణలు
- వైయస్సార్సీపి మందస మండల యువజన అధ్యక్షులు సేనాపతి కిషోర్



( సందేశం టైమ్స్ -పలాస) దేశ చరిత్రలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చారిత్రాత్మక నిర్ణయాలతో సంక్షేమ పథకాలను అమలు చేసి పేదల తలరాతలను మార్చిన దైవం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వైఎస్ఆర్సిపి మందు మండల యువజన అధ్యక్షులు సేనాపతి కిషోర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దివంగత నేత, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు కంటే మరో నాలుగు అడుగులు ముందుకు వేసి తండ్రికి తగ్గ కుమారుడుగా వైయస్ జగన్ గత ప్రభుత్వ హయాంలో విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్ద పేట వేసి ప్రజల అభ్యున్నతికి బాటలు వేశారని కిషోర్ కొనియాడారు. నా ఎస్సీ.. నా బీసీ.. నా మైనారిటీ అంటూ బడుగులను అక్కున చేర్చుకున్న ఏకైక నాయకుడు వైయస్ జగన్ అని వెల్లడించారు. సమాజంలో అందరితోపాటు సమానంగా ఉండాలన్న సంకల్పంతో రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ప్రభుత్వ సంక్షేమం పథకాలు నేరుగా పేదలకు అందించి, పరిపాలనలో నూతన వరవడిని తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందని తెలిపారు. ఏకంగా 31 లక్షల మంది ఇండ్ల స్థలాలతో పాటు ఇల్లు నిర్మించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు గుర్తు చేశారు. వైయస్ జగన్ హయాంలో ఏ పథకమైన పేదల సంక్షేమమే ప్రామాణికంగా తీసుకొని అమలు చేసినట్లు వెల్లడించారు. బడుగు, బలహీన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి పేదల గుండెల్లో కొలువు దీరేరని చెప్పారు. ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి విషయంలో మూలపేట పోర్టు నిర్మాణానికి పునాదిరాయి వేసి దాదాపు సగం వరకు పనులు కొనసాగించారు. అలాగే పలాస నియోజకవర్గానికి వంశధార నది త్రాగునీరు అందించేందుకు సుమారు 700 కోట్ల రూపాయలు ఖర్చుతో వైయస్సార్ సుజల ధార అనే బృహత్తర ప్రాజెక్టు అందించారన్నారు. ప్రధానంగా కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం ఏకంగా 70 కోట్ల రూపాయలు వ్యయ%శీ% తో డాక్టర్ వైయస్సార్ కిడ్నీ రీసెర్చ్ కేంద్రం పలాసలో నెలకొల్పారని ఆయన గుర్తు చేశారు. జగన్ పుట్టినరోజును ప్రతి పేదవాడు ఇంట్లో పండగగా భావిస్తున్నారని తెలిపారు. పలాస నియోజకవర్గం వ్యాప్తంగా జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను రాష్ట్ర మాజీమంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నేతృత్వంలో భారీ స్థాయిలో నిర్వహించినట్లు వెల్లడించారు. పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే మళ్లీ వైయస్ జగన్ సీఎం కావాలని ఆయన ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాలకు తీరని అన్యాయం జరుగుతున్నట్లు ఆరోపించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై వైఎస్ఆర్సిపి చేపట్టిన కోటి సంతకాల ఉద్యమంతో కూటమిలో వణుకు మొదలైనట్లు సేనాపతి కిషోర్ తెలిపారు.

# వాడపల్లి వెంకన్నను దర్శించుకున్న రెడ్డి సుబ్రహ్మణ్యం : అనంత కుమారి దంపతులు









(సందేశం టైమ్స్- ఆత్రేయపురం ) కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం గారు, వారి ధర్మపత్ని శ్రీమతి రెడ్డి అనంత కుమారి గారు (ఏపీ బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్) ఈ రోజు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఈ దంపతులకు ఆలయ అధికారులు, సిబ్బంది సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి ఆశీర్వచనాలు అందజేసి,వేద ఆశీర్వచనం చేశారు,అనంతరం ప్రసాదాలు మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సుబ్రహ్మణ్యం గారితో పాటు పలువురు పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# పెద్దారెడ్డిపేట్‌లో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన





సందేశం టైమ్స్ :అందోల్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 20 ప్రజాసేవకు ప్రతీకగా నిలుస్తున్న పోలీస్ సతీష్ ఆధ్వర్యంలో, పోలీస్ సంగప్ప ప్రథమ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో పెద్దారెడ్డిపేట్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని పెద్దారెడ్డిపేట్ జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయగా, ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో వైద్య నిపుణులు ప్రజలకు అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా వైద్యం అందించారు. డాక్టర్ హిమబిందు (జనరల్ ఫిజిషియన్), డాక్టర్ సూచరిత (గైనకాలజిస్ట్), డాక్టర్ మహేందర్ (కంటి వైద్య నిపుణుడు), డాక్టర్ శంకర్ చౌహాన్ (చర్మ వ్యాధులు), డాక్టర్ పరుశు రాం ఆనంద్ (జనరల్ ఫిజిషియన్)లు రోగులను పరీక్షించి చికిత్స అందించారు. పోలీస్ సతీష్ మాట్లాడుతూ, ఈ ఉచిత వైద్య శిబిరానికి పెద్దారెడ్డిపేట్‌తో పాటు సింగూరు, రాయపాడ్, మంతూర్ తదితర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారని తెలిపారు. శిబిరానికి వచ్చిన వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యాంపు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. ఈ సందర్భంగా రోగులకు బీపీ, రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఇంజెక్షన్లు, టాబ్లెట్లు, సిరప్‌లు ఉచితంగా అందించామని తెలిపారు. అదేవిధంగా రక్తదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ కుమ్మరి అనసూయ–లింగయ్య మాట్లాడుతూ, పోలీస్ సంగప్ప ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరానికి వివిధ గ్రామాల ప్రజలు వచ్చి వైద్యం పొందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజాసేవే లక్ష్యంగా ప్రతి నెలా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ప్రజల క్షేమం, సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్న కుమ్మరి లింగయ్య ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని గ్రామస్తులు కొనియాడారు. ఉచిత కంటి చికిత్స చేయించుకున్న వారికి త్వరలోనే కంటి అద్దాలు ఉచితంగా అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆ రోజునే గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించేందుకు కూడా ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమ్మరి అనసూయ%–%లింగయ్య, బసవంతరావు పాటిల్, ఎర్ర మల్లేశం, మహేష్ బాబు, సందీప్ కుమార్‌తో పాటు గ్రామ ప్రజలు, నిర్వాహకులు పాల్గొన్నారు.

# సమాజానికి న్యాయం అందించడమే సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ లక్ష్యం



సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 20 సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలో అపాయింట్మెంట్ లెటర్‌లు, ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేషనల్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ కరీం ఆదేశాలు, స్టేట్ కన్వీనర్ షేక్ మహబూబ్ సూచనల మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పి.వి. భైరవన్ శర్మ చేతుల మీదుగా సంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహమ్మద్ అబ్బో అలీ ఖురేషికి అపాయింట్మెంట్ లెటర్, ఐడీ కార్డులు అందజేసి అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు జగత్ కృష్ణ లడ్డు, ఎల్. మమత, సంధ్య, తాటికొండ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. నూతన బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ అబ్బో అలీ ఖురేషిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సివిల్ ప్రొటెక్షన్ లీగల్ సర్వీసెస్ ద్వారా సామాన్యులకు న్యాయ పరిరక్షణతో పాటు చట్టపరమైన అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో సంస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు న్యాయ సేవలను విస్తరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

# విజీ-గ్రామ్ జి బిల్లు ను వెంటనే ఉపసంహరించుకోవాలి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 20డిసెంబర్ 2025 వామపక్షాల పోరాటంతో ఎన్ఆర్ఈజీఎస్ ఉపాధి హామీ పథకాన్ని యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టింది ఈ పథకానికి కొర్రి లు పెడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుందని తక్షణమే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని సిపిఎం ఆందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా జోగిపేట హనుమాన్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టానికి రక్షణ కల్పించి పేద ప్రజల ఆదుకోవలసిన కేంద్ర ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తూ పార్లమెంట్లో బిల్లు ప్రవేశ పెట్టడం పేదల నోటికాడు ముద్ద లాక్కోవడమేనని అన్నారు. గతంలో పనికి అప్లై చేసుకున్న 15 రోజులకు పని కల్పించే విధంగా పని లేనిచో నిరుద్యోగ భృతి చెల్లించే విధంగా చట్టం ఉందని ఈ చట్టానికి తూర్పు పొడుస్తూ కాలువలు చెరువులు మరమ్మత్తుల పేరా జెసిపి ఇతర యంత్రాలను వాడుకోవచ్చని చెప్పడం చాలా దుర్మార్గం అని యంత్రాలు వాడడం అంటే కాంట్రాక్టర్ల జేబులు నింపడమే అని అన్నారు తక్షణమే పేదలకు నష్టపరిచే ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని లేనిచో దేశవ్యాప్తంగా పోరాట ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ ఏరియా కమిటీ సభ్యులు ప్రభాకర్, శేఖర్, రాజు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్‌లోనూ కుల వివక్షేనా..? ఎమ్మెల్యే తీరుపై టీఎస్ఏ ఫైర్



మీరు పంపిన వివరాల ఆధారంగా, సందేశం టైమ్స్ పత్రిక కోసం వార్తా కథనం ఇక్కడ ఉంది

సందేశం టైమ్స్ - న్యూస్ డెస్క్: కోదాడలో సంచలనం సృష్టించిన కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో అధికారులపై తీసుకున్న చర్యల్లోనూ కుల వివక్ష ప్రస్ఫుటంగా కనిపిస్తోందని టీఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఎం. శ్రీకాంత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ కేసుకు సంబంధించి స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తీరును తప్పుబడుతూ, లాకప్ డెత్‌కు ప్రత్యక్ష కారణమని ఆరోపణలు ఎదుర్కొంటున్న చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డిని కేవలం ఎస్పీ ఆఫీసుకే అటాచ్ (%ఎ=%) చేసి, బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని మాత్రం సస్పెండ్ చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే తన స్వకులస్తులను కాపాడుకుంటూ, ప్రజాగ్రహాన్ని దారి మళ్ళించేందుకే ఇలాంటి పక్షపాత చర్యలకు పాల్పడుతున్నారని, సామాజిక వర్గాలను బట్టి శిక్షలు వేసే ఇటువంటి దిగజారుడు రాజకీయ వైఖరి నశించాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.



TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006